# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం । 5 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 5


## ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

4 లో

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్







# జల వనరుల మణిహారం

-ఇప్పటికే 38 చెక్‌డ్యామ్‌లు

-కొత్తగా మరో రెండు మంజూరు

సిద్దిపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట నియోజకవర్గం భూగర్భ జలవనరుల వలయంగా మారుతుంది. ఒకనాడు సాగునీటి కోసం ఇబ్బందులు పడిన రైతులు క్రమంగా కాలువల ద్వారా నీరు మళ్లించుకునే పరిస్థితులు వచ్చాయనే చెప్పవచ్చు. ఎండాకాలం వచ్చిందంటే గుక్కెడు మంచినీళ్ల కోసం ఇబ్బంది పడ్డ ప్రజలు ఎక్కడ చూసినా నెర్రలుబారిన భూములే కనిపించేవి. దీంతో నాడు కేసీఆర్ మొదలు నేడు హరీష్‌రావు వరకు సిద్దిపేట నియోజకవర్గంలో సాగునీటికి కటకట ఉండొద్దనే ఉద్దేశంతో జలవనరులను ఒడిసి పట్టేందుకు చేపట్టిన చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కొనసాగుతూనే వస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో 38 చెక్‌డ్యామ్‌లు ఉండగా, కొత్తగా మరో రెండు చెక్‌డ్యామ్‌లు మంజూరయ్యాయి. సిద్దిపేట వాగుపై 29 చెక్‌డ్యామ్‌లు ఉండగా, పెద్ద వాగుపై తొమ్మిది చెక్‌డ్యామ్‌లు ఇప్పటికే ఉన్నాయి. వీటికి తోడుగా మరో రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 4.62 కోట్లు మంజూరయ్యాయి. కస్తూరిపల్లి చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ. 3.28 కోట్లు, గోపులాపూర్ చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ. 1.34 కోట్లు మంజూరి అయ్యాయి. నాడు కేసీఆర్ వృథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టేందుకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి శ్రీకారం చుడితే నేడు మంత్రి హరీష్‌రావు అదేబాటలో నడుస్తూ భూగర్భ జలాల పెంపునకు చెక్‌డ్యామ్‌లే ప్రధానమని భావించి విరివిగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి కృషి చేస్తూ వస్తున్నారు. ఒకనాడు వర్షం పడితేనే చెక్‌డ్యామ్‌లు కళకళలాడేవి. కానీ నేడు ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించి నిర్మించిన రంగనాయక సాగర్‌తో మండుటెండల్లోనూ చెరువులే కాకుండా చెక్‌డ్యామ్‌లూ మత్తళ్లు దుంకుతున్నాయి. ఇప్పటికే నియోజ

మిగతా 2లో..

# రుణమాఫీ సొమ్ము రైతులకు చేరేలా చూడాలి

-ప్రతి రైతుకు కొత్త రుణం అందేలా చర్యలు తీసుకోవాలి

-రైతుల ఫిర్యాదులు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి

-రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు అమలు చేసిన రైతురుణమాఫీ సొమ్ము రైతులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం హైదరాబాద్‌నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీపై ఆయా జిల్లాల కలెక్టర్‌లతో



మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు 18 లక్షల 79 వేల మంది రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసామని,

మిగతా 2లో..



## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

5 లో

రూ. 4016 వేలు అందిస్తూ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# జల వనరుల మణిహారం



మొదటి పేజీ తరువాయి..

కవర్గంలో సాగునీటికి కొదువ లేనప్పటికీ మరికొంత ప్రాంతానికి సాగునీటిని అందించేందుకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం తప్పనిసరి అని భావించి మరో రెండు చెక్ డ్యామ్‌లకు మంజూరి లభించింది. కస్తూరిపల్లి గ్రామం వద్ద నిర్మించనున్న చెక్‌డ్యామ్‌ను రూ. 3.28 కోట్లతో చేపట్టనుండగా, ఈ చెక్‌డ్యామ్ ద్వారా నాలుగు గ్రామాల్లోని 200 ఎకరాల ఆయకట్టుకు లాభం చేకూరనుంది. అదేవిధంగా నారాయణరావుపేట మండలం గోపులాపూర్ వద్ద రూ. 1.34 కోట్లతో చేపట్టనున్న చెక్‌డ్యామ్ ద్వారా 50 ఎకరాల ఆయకట్టు సాగయ్యేట అవకాశం ఉంటుంది. రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాల కోసం నిధులు మంజూరు కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### -రైతుల సంతోషమే లక్ష్యం

### -మంత్రి హరీష్‌రావు



తెలంగాణ ఉద్యమం చేపట్టిందే నీటి వాటాను దక్కించుకోవడానికని, నియోజకవర్గంలో సాగునీటికి ఇబ్బంది ఉండొద్దనే లక్ష్యంతోనే విరివిగా చెక్‌డ్యామ్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ద్వారా రంగనాయక సాగర్ నింపి ఆ నీటిని మండుటెండల్లో విడుదల చేయడం ద్వారా చెరువులు, చెక్‌డ్యామ్‌లు మత్తళ్లు దుంకుతున్నాయని, ఇక సిద్దిపేట ప్రాంత రైతులు చినుకు కోసం ఆకాశం వైపు చూడాల్సిన అవసరం లేదని, రంగనాయక సాగర్ ఒక్కసారి నింపితే నియోజకవర్గంలో రెండు పంటలకు డోకా ఉండదన్నారు. నిధులు మంజూరి అయ్యాయని, వెనువెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణాలను చేపడుతామని తెలిపారు.

## నీలం మధు వెంటే మేమంతా

### రోజురోజుకు బలపడుతున్న బిసి వాదం

### నీలం మధుకు ఆయా గ్రామాల ప్రజల సంపూర్ణ మద్దతు



గుమ్మడిదల, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః బహుజన నాయకుడు, బిసి బిడ్డ నీలం మధు వెంటే మేమంతా ఉంటామంటూ గ్రామాల్లోని సబ్బండ వర్గాలు ముందుకు వస్తున్నాయి. సామాజిక న్యాయం నినాదంతో అన్ని సబ్బండ వర్గాలు ఏకమవుతున్నాయి. గత నాలుగు ఏళ్లుగా అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు సేవలు పటాన్‌చెరు నియోజకవర్గానికి అవసరమని గుర్తు చేస్తున్నారు. పార్టీల టికెట్లు పక్కనపెట్టి ఈసారి సబ్బండ వర్గాల తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాల్సిందే అంటూ ఘంటాపథంగా కోరుతున్నారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుండి తరలివస్తున్న ప్రజలు నీలం మధు ఎన్నికల్లో పోటీ చేయాలని కోరుతూ తమ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నారు. నీలం మధు ముదిరాజ్‌కు మద్ధతుగా పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ, గుమ్మడిదల మండలం గ్రామ ప్రజలు కదిలివచ్చారు. అన్ని కుల సంఘాలకు సంబంధించిన వారు నీలం మధును కలిసి తమ మద్ధతు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీ చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా నీలం మధు ముదిరజ్‌కే పూర్తి మద్ధతు ఇచ్చి గెలిపించు కుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తనమీద ఉన్న ప్రేమాభిమానాలతో తనకు ఏకగ్రీవంగా సంపూర్ణ మద్ధతు ప్రకటించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఖచ్చితంగా మీ అందరితో చర్చించి పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని, త్వరలో తన కార్యాచరణను ప్రకటిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల నాయకులు డి. నర్సింలు, మత్స్య శాఖ అధ్యక్షులు కె. ఆంజనేయులు, ధనంజయ్, యాద కిషన్, పాండు, కృష్ణ, పోచయ్య, సుభాష్, శ్రీశలైం, నాగయ్య,రామేశ్వరం బండ నాయకులు మన్నె ఆంజనేయులు, సురేష్, బిక్షపతి, గడ్డమీది రవి, ప్రవీణ్, విష్ణు, జనార్ధన్, నాగరాజు, హరీష్ గౌడ్, శ్రీనివాస్, అశోక్, మహేష్, శివశంకర్, గోవర్ధన్, దినేష్, విక్రం గౌడ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలి

### సిపియం జిల్లా కార్యదర్శి జి. భాస్కర్



దుబ్బాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం పెంచిన నిత్యావసరాల ధరలు వెంటనే తగ్గించాలని సిపియం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంఆర్‌ఓ కార్యాలయ ముందు సిపియం ఆధ్వర్యంలో నిత్యావసరాల ధరలు తగ్గించాలంటూ ధర్నా నిర్వహించి ఉపతహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై నియంత్రణ పూర్తిగా ఎత్తివేసి ఇష్టానుసారంగా ధరలు పెంచి దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు. రూ. 400లున్న గ్యాస్ సిలిండర్ రూ.1200 చేసి ఎన్నికల సందర్భంగా రూ. 200 తగ్గించి ప్రజలను మోసం చేస్తుందన్నారు. బీజేపి ప్రభుత్వం ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కార్పోరేట్ అనుకూల విధానాలతో పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధనాలు మానుకొని ప్రజా అనుకూల పరిపాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు ఎండి. సాజిద్, మల్లేశం, రాజు, శంకర్, అల్లావుద్దీన్, మైమూద్, నర్సింలు, నగేష యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సొమ్ము రైతులకు చేరేలా చూడాలి



మొదటి పేజీ తరువాయి..

ఇందుకోసం 9 వేల 650 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల లక్షా 60 వేల మంది రైతుల ఖాతాలో నిధులు జమ చేయలేకపోయామని, రైతుల ఆధార్ వివరాలు పరిశీలించగా 95 వేల 845 మంది రైతులకు విడుదల చేసిన రైతుబంధు ఖాతాలున్నాయని, మరో 48 వేల మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలు ఎన్‌పిఎసిఐ సంస్థ నుండి సేకరించి రాష్ట్ర స్థాయి నుండి నేరుగా విడుదల చేస్తామన్నారు. మరో 16 వేల మంది రైతుల వివరాలు జిల్లాల వారీగా పంపడం జరిగిందని, వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి సదరు రైతుల వివరాలు తెలియజేయాలని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ మరో రెండు మూడు వారాల్లో పూర్తి చేయడం జరుగుతుందని, 22 లక్షల పైగా రైతుల ఖాతాలకు రుణమాఫీ నిధులు పది వేల కోట్ల పైగా విడుదల చేస్తామని, చివరి లబ్ధిదారుడి వరకు రైతురుణమాఫీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాల కలెక్టర్‌లు ప్రతి రైతుకు నూతన రుణం అందేవిధంగా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫీపై రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి జిల్లాలో వ్యవసాయ శాఖ , బ్యాంకర్ల నుండి ఒక అధికారితో గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. వృద్ధాప్య ఆసరా పింఛన్‌దారులు మరణించిన పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద పెండింగ్ రుసుము వసూలు ప్రణాళికాబద్ధంగా చేయాలని, రూ. 10 లక్షల కంటే ఎక్కువ రుసుము ఉన్న లబ్ధిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సెప్టెంబర్ 15న సీఎం కేసీఆర్ 9 వైద్య కళాశాలలను ఆన్లైన్ ద్వారా ప్రారంభించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్లు ఆయా వైద్య కళాశాలలను పరిశీలించి తరగుతు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్, డిఆర్‌డిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

### -బీజేపిలో చేరిన వివిధ పార్టీల యువకులు

### -సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః సబ్బండ వర్గాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు బీజేపి పార్టీతోనే అందుతా యని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం రోజున అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లికి చెందిన వివిధ పార్టీల లోని 30 మంది యువకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపి పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం నేడు ప్రపంచ అగ్ర దేశాల సరసన అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో నిధుల విడుదల చేస్తూ కీలక భూమిక పోషిస్తుం దని, జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే లైన్‌ల ఏర్పాటుతోపాటు వివిధ పథకాలు అందిస్తూ ప్రజలకు చేరువగా నిలుస్తుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజా గొంతుకైన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈసారి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అందనంత మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించుకొని దుబ్బాకను కాషాయ జెండా అడ్డాగా మారుస్తామన్నారు. బీజేపి పార్టీలో చేరిన వారిలో దోమకొండ నాగరాజు గౌడ్, ఐతంరాకేష్, బొడ్డు బాలమల్లు, దూదేకుల రజాక్, నీల నరేష్, బొల్లు లక్ష్మ ణ్, నీల లక్ష్మి, నర్సవ్వ, నీల నరేష్, బాల్‌శెట్టి, రమేష్ గౌడ్, తాండ్రల నవీన్ పాల్గొన్నారు.

## మైనంపల్లి ఆర్గనైజేషన్ చేయూత



పాపన్నపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః కొత్తపల్లి గ్రామానికి చెందిన మాదిగ దుర్గయ్య, యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కాలనీకి చెందిన వడ్డెర స్వామిలు వేరువేరు ఘటనల్లో మృతి చెందగా ఆర్గనైజేషన్ సభ్యుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మైనంపల్లి రోహిత్ వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మాదిగ దుర్గయ్య కుటుంబానికి రూ. 5 వేలు, వడ్డెర స్వామి కుటుంబానికి రూ. 10 వేలు ఆర్గనైజేషన్ సభ్యుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులు మైనంపల్లి రోహిత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం రాష్ట్ర నాయకులు నర్సింలు, తెరాస నాయకులు సంగమేష్, సంతోష్ గౌడ్, సాయిలు, టప్ప మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలం మాకే కేటాయించాలి

## కొమురవెల్లి గౌడ సంఘం నాయకుల డిమాండ్
### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



కొమురవెల్లి, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద గత ఎనిమిది సంవత్సరాల క్రితం కొమురవెల్లి గ్రామ సర్వే నెంబర్ 223/11లో కేటాయించిన 10 గుంటల ఖాళీ స్థలాన్ని కొంతమంది రాజకీయ కుట్రలతో గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం, ఖాళీ స్థలాన్ని అడ్డుకునే విధంగా చూస్తున్నారన్నారు. అట్టి స్థలాన్ని తమకే కేటాయించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, ఈ విషయమై స్పందించి ఎంఆర్ఓ, ఆర్డీఓలకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా గౌడ సంఘానికి కేటాయించిన సర్వే నెంబర్ 223/11లో ఖాళీ స్థలాన్ని నిత్యాన్నదాన సత్రం నిర్మించుకునే విధంగా గౌడ సంఘానికి కేటాయించాలని కోరుతూ సోమవారం మండల గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. అనంతరం కొమురవెల్లి మండల గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ మల్లన్న ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం నిర్మించుకునే విధంగా చూడాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆ స్థలంలో మేము భూమిపూజ చేసుకొని, అక్కడ నీటి వసతికై బోరు కూడా వేయించి గతంలోనే సుమారు రూ. 2 లక్షలు ఖర్చు చేశామన్నారు. తమ పది గుంటల ఖాళీ స్థలాన్ని కొంతమంది రాజకీయ నాయకులు వేరే సంఘాలకు కేటాయించే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కుట్ర రాజకీయాలు మానుకొని మా గౌడ సంఘానికి స్థలం కేటాయించే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీస్‌రావుకు గతంలో వినతిపత్రం అందించామన్నారు. రాష్ట్రంలో ఎంతగానో పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఎంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తూ వెళ్తుంటారు. దేవాలయం వద్ద ఉన్న అద్దె గదులు డోనర్స్‌లు నిర్మించినవే కాబట్టి దేవస్థానం గదులు దొరకాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారు భక్తులు. కాబట్టి గౌడ సోదరులకు సేవ చేసే విధంగా ఉంటుందని గౌడ సంఘం నిత్యాన్నదాన సత్రం నిర్మించుకోవడానికి మేము ఎంతో పోరాడుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమలను గుర్తించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, కోశాధికారి బుడిగె గురువయ్య గౌడ్, బుడుగు శ్రీను గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, ముత్యం పర్శరాములు గౌడ్, కొయ్యడ నరేష్ గౌడ్, ముత్యం విజయ్, కనకయ్య, ఐలయ్య, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## యువతకు అండగా నిలుస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే
### మల్లుపల్లి యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత



మిరుదొడ్డి, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: దుబ్బాక నియోజకవర్గ యువకులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు అండగా నిలుస్తున్నారని మల్లుపల్లి ఉప సర్పంచ్, బీజేపి జిల్లా నాయకులు కనకరాజు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో 30 మంది యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతీ యువకులకు లైసెన్స్ అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇందుకు అపూర్వ స్పందన లభించిందన్నారు. ఈ క్యాక్రమంలో బీజేపి నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్, మహిపాల్, దయాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి అప్పగించిన ఎస్ఐ నరేష్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అందించినట్లు మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన తీపిరెడ్డి రాజు అల్వాల వద్ద మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. సిఈఐఆర్ ద్వారా పరిశీలించి ఫోన్‌ను బాధితుడు రాజుకు అందించడం జరిగిందన్నారు.

## ఇండియా కూటమిని చూస్తే మోదీకి వణుకు
### ఓట్లు దండుకునేందుకు బీజేపి జమిలి ఎన్నికల పేరిట మోసం
### టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: ఇండియా కూటమిని చూస్తే ప్రధాని నరేంద్ర మోదీకి వణుకు పుట్టిందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల పట్ల ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు అన్ని పార్టీలతో కూటమిగా ఇండియా ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందనే సంకేతాలు రావడంతోనే ఒకేదేశం, ఒకేసారి ఎన్నికల పేరిట జమిలి అంటూ బీజేపి ముందుకు వస్తుందన్నారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే రెండోసారి అధికారంలోకి వచ్చినపుడు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. జమిలి ఎన్నికల కమిటీలో బీజేపికి అనుకూలమైన వారికే చోటు ఇచ్చారని, ఇతర పార్టీలను ఆహ్వానించలేదన్నారు. అలాంటి ఎన్నికలు రావడం కష్టమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, దేశ అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నిరూపిస్తామన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా నాయకులు, కార్యకర్తలు అన్నివిధాలుగా సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రమేష్, గయజుద్దీన్, గ్యాదరి మధు, రాశద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర ధరల అదుపులో కేంద్రం విఫలం
### సిపియం ఆధ్వర్యంలో
### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొండపాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: నిత్యావసర ధరలు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ సిపియం ఆధ్వర్యంలో కొండపాక మండలం వెలికట్టలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపియం కొండపాక మండల కార్యదర్శి ఆముదాల బాలనర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. నిత్యావసర ధరలు అదుపులో లేకుండా మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని, విద్యా, వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో సామాన్య ప్రజానీకం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. కానీ కార్పోరేట్ శక్తులకు మాత్రం ఎలాంటి కష్టనష్టాలు లేకుండా వారికి అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని సామాన్య ప్రజానీకం సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## లక్ష పైచిలుకు మెజార్టీతో గెలవనున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి
### వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్‌లు గల్లంతే
### ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు



మిరుదొడ్డి, సెప్టెంబర్ 4, మనం న్యూస్‌: రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో లక్ష మెజార్టీ పై చిలుకుతో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఎంపిటిసి - 1 సుతారి నర్సింలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపి పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. కేవలం వారి పార్టీల ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకులు రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం విమర్శలు మానుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక తెరాస ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీ పై చిలుకుతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# టెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

## -జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జరిగే టెట్ పరీక్ష పేపర్ – 1 ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్ – 2 మధ్యాహ్నం 2:30 గంటగల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న దృష్ట్యా జిల్లాలో పేపర్ – 1 పరీక్ష 36 సెంటర్లలో 8625 మంది, పేపర్ – 2 పరీక్ష 30 సెంటర్లలో 6817 మంది అభ్యర్థులు రాయనున్నారని తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత




శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తుతోపాటు స్ట్రాంగ్ రూమ్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్లకు, పరీక్ష సామాగ్రికి రవాణాకు సెక్యూరిటీ కల్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరేలా ఆర్టీసి బస్సులను నడపాలని, ప్రతిపరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్‌కు అంతరాయం కాకుండా నిరంతాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, పంచాయతీ, మున్సిపల్ శాఖలు పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ నాగరాజమ్మ, అడిషనల్ డిసిపి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సూర్యప్రకాష్, డిఎంహెచ్‌ఓ డా. కాశీనాథ్, విద్యుత్ ఎస్ఈ మహేష్, మున్సిపల్ కమీషనర్‌లు, ఆర్టీసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః కుకునూరుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ తెలిపారు. సోమవారం రోజున గ్రామానికి చెందిన రజితకు రూ. 60 వేలు, రామవ్వకు రూ. 30 వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంలాంటిదని, వారికి ఆపదలో ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

## వారి సేవలు ఎనలేనివి

### ఇరువురి మృతి పట్ల మంత్రి సంతాపం






సిద్దిపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి చెందిన దేశపతి మధుసూదన్ శర్మ, ప్రముఖ వ్యాపారవేత్త తడకమడ్ల విశ్వం అకాల మరణం పట్ల మంత్రి హరీష్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. వారి అకాల మృతి తనను ఎంతగానో కలిచివేసిందని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. మధుసూదన్ శర్మ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, వ్యాపారవేత్త విశ్వం కూడా డబ్బు సంపాదన కోసమే కాకుండా సామాజిక బాధ్యతను నిర్వహిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యుడయ్యాడన్నారు.

## ఉత్తమ బోధనకు పురస్కారం

### పాపన్నపేట నుండి పది మందికి జిల్లా స్థాయి అవార్డులు



పాపన్నపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః విద్యారంగంలో విశేష సేవలందించినందుకు ప్రతి యేడాది సెప్టెంబర్ 5వ తేదీన అందజేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు పాపన్నపేట మండలం నుండి పదిమంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరిలో జె. శ్రీనివాస్ (ఎస్.ఏ. ఇంగ్లీష్) యూసుఫ్ పేట, బి. వేణుగోపాల్ (ఎస్ఏ. బయోసైన్స్) కొడపాక, టి. నర్సింలు (ఎస్ఏ. సోషల్) నాగ్సాన్‌పల్లి, జై. వైరేశం (హిందీ భాషా పండితులు) పాపన్నపేట, కె. రవిందర్‌రెడ్డి (ఎస్‌జిటి) గాజుల గూడెం, ఎన్. రాజు (ఎస్‌జిటి) అన్నారం తండా, పంతులు మాధవి (ఎస్‌జిటి) యూసుఫ్‌పేట, కుమ్మరి సిద్ధయ్య (ఎస్‌జిటి)కొత్తపల్లి, విక్రాంత్ (ఎస్‌జిటి) శానాయిపల్లి, భాగ్యమ్మ (ఎస్‌జిటి) రామతీర్థం పాఠశాలల నుండి ఎంపికయ్యారు. ఎంపికైన ఉపాధ్యాయులకు నేడు సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. వీరి ఎంపిక పట్ల ఎంఈఓ నీలకంఠం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## యువత స్వయం ఉపాధితో ముందుకెళ్లాలి

### ఎమ్మెల్యే రఘునందన్‌రావు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః యువత స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన కౌకూరి యాదగిరి ఏర్పాటు చేసిన హెయిర్ కటింగ్ సెలూన్ ప్రారంభోత్సవంలో పాల్గొని సెలూన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సమయం వృథా చేయకుండా ఏదో ఒక స్వయం ఉపాధితో ముందుకువెళ్తూ ఆర్థికంగా బలపడాలన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఏఎంసి డైరెక్టర్ పబ్బ అశోక్ కుటుంబాన్ని పరామర్శించారు. వారితోపాటు సర్పంచ్ ముత్యంగారి యాదగిరి, బీజేపి అధ్యక్షులు పోతరాజు కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య, భూపాల్‌రెడ్డి, తిప్పగౌని సత్యనారాయణ గౌడ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి

### కుటుంబానికి నాయకుల పరామర్శ

కొండపాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేం దర్‌రెడ్డి తల్లి లక్ష్మి దశదినకర్మ సోమవారం కొండపాకలో జరగడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేంద ర్‌రెడ్డిని పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజావాణి ఫిర్యాదులు

# తక్షణమే పరిష్కరించాలి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అందిన ఫిర్యాదులను జిల్లా అదనపు (రెవెన్యూ)కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, ఆసరా పింఛన్‌లు మొత్తం 15 ఆర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగరాజమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షం

సిద్దిపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః గత రెండు రోజులుగా సిద్దిపేట జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం అన్నదాతల్లో ఆనందాన్ని నింపుతోంది. దాదాపు నెల రోజులుగా పత్తాలేని వరుణుడు ఒక్కసారిగా ఎడతెరిపి లేకుండా వర్షాన్ని కురిపిస్తుండడంతో పలు పంటలకు లాభం చేకూరుతుందన్న సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు అన్నదాతలు. మొక్కజొన్న, పత్తి పంటలకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని పంటలను సాగు చేసిన అన్నదాతలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇంకో వైపు ఆకు కూరలు, కూరగాయల తోటలను సాగు చేస్తున్న రైతులు కూడా రెండు రోజుల వర్షానికి హర్షాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ మరో రెండు రోజులు ఇదే పరిస్థితి ఉంటే ఆకుకూరలు, కూరగాయల తోటలకు అపార నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందని వాపోతున్నారు. గత నెల రికార్డు స్థాయిలో టమాట, ఇతర కూరగాయల ధరలు విపరీతంగా పెరగగా, వర్షాలు లేకపోవడంతో పెద్ద సంఖ్యలో రైతులు కూరగాయల ఆకుతోటలను సాగు చేయడంపై దృష్టి సారించారు. ఇప్పుడిప్పుడే తొలి ఖాత చేతికందుతున్న దశలో ఇదే వర్షం మరో రెండు రోజులు కొనసాగితే కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లి ఒక్కసారిగా కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు.

### –చెరువులకు జలకళ

ఇప్పటికే జిల్లాలోని చెరువుల్లో నీరు పుష్కలంగా వచ్చి చేరగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిండు కుండలా మారాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి ఉంటే నియోజకవర్గంలోని చెరువులు, చెక్‌డ్యామ్‌లు పరవళ్లు తొక్కే అవకాశం ఉంది.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

పటాన్‌చెరు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః సమాజంలో అందరితో సమానంగా దివ్యాంగులు సైతం గౌరవప్రదంగా జీవించాలని, వారి వైకల్యం సామాజిక జీవన ప్రమాణంతో సమానంగా ఉండేలా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల, పెన్షన్ లబ్ధిదారుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ ప్రొసీడింగ్ కాపీలను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో దివ్యాంగులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు. వారికి కనీసం ప్రతి నెల మందులకు కూడా సరిపడని రూ. 500 ల పెన్షన్ అందించి వారి పట్ల గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ వారికి ఆసరాగా నేడు వారికి ప్రతి నెల పింఛన్ రూ. 4016 లకు పెంచి వారి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. దీని ద్వారా దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా సీఎం కేసీఆర్ నిలిచారన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్ధతు అందించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు సొంత నిధులతో సుమారు 300లకు పైగా స్కూటీలు పంచి వారి సంక్షేమానికి కృషి చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనూ తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్,



డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌రావు, ఎంపిపిలు దేవానందం, ప్రవీణ, విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్‌రెడ్డి, సుప్రజా వెంకట్‌రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్‌లు లలిత సోమిరెడ్డి, రోజా బాల్‌రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్, ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కుమార్ గౌడ్‌తోపాటు ఆయాశాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాస బోనాలు

**దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**



రామచంద్రాపురం, సెప్టెంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధిః శ్రావణమాసంలో బోనాల పండుగ సందర్భంగా రామచంద్రాపురంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఐదుగుళ్ల పోచమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ దేవతలను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తొట్టెలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అందరికీ పోచమ్మ తల్లి దయ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో 112వ డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్‌సింగ్, సంగారెడ్డి మైనార్టీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, శాంతమ్మ, శ్రీరాములు, పీటర్, నవీన్ గౌడ్, సతీష్ గౌడ్, గిరి సామ్రాట్, నవీన్, రసూల్, పాషా సంతోష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పేరున జిల్లా ఏర్పాటు చేయాలి

**-హైదరాబాద్‌లో స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి**

**-అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆస శ్రీరాములు**



దుబ్బాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః భారతదేశంలో పేద ప్రజల విముక్తి కోసం, చైతన్యం కోసం జీవితకాలం అహర్నిశలు పోరాడి పాటుపడిన ప్రజాయుద్ధ నౌక, కవి, రచయిత, వాగ్గేయకారుడు, తాత్విక సిద్ధాంతకర్త గద్దర్ అలియాస్ గుమ్మడి విఠల్ పేరున జిల్లాను ఏర్పాటు చేయాలని డా. అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విశ్వరత్న డా. బిఆర్. అంబేద్కర్ తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడంతోపాటు నవభారత నిర్మాణానికి భారత రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించాలని గద్దర్ తన పాటల ద్వారా ప్రపంచ ప్రఖ్యాతి పొందారని ఆస శ్రీరాములు పేర్కొన్నారు. గద్దర్ ఆకస్మిక మరణం పేద వర్గాలకు తీరని లోటని, పేద ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన గద్దర్ చరిత్ర ఏళ్లకాలం భవిష్యత్ తరాలకు తెలియాలంటే ఆయన పేరున జిల్లా ఏర్పాటు చేయడం ద్వారా శాశ్వతంగా గుర్తింపు ఉంటుందన్నారు. హైదరాబాద్‌నగరంలో ఆయన పేరుమీద స్మృతివనం ఏర్పాటు చేసి ఆయన జీవిత చిత్రాలను ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లయితే గద్దర్ స్థిర స్థాయిగా ప్రజలకు గుర్తుంటాడన్నారు. దీనికై ప్రజా సంఘాలు, దళిత సంఘాలు పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అదే మనం గద్దర్‌కు ఇచ్చే అసలైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు.

## తండ్రి ప్రవర్తనతో విసుగుచెందిన కుమారులు

**ఇనుప పైపుతో కొట్టడంతో తండ్రి మృతి**

**కింద పడి మృతి చెందినట్లుగా చిత్రీకరణ**

**భార్య, కుమారులపై కేసు నమోదు చేసిన పోలీసులు**




దుబ్బాక, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః పరాయి మహిళతో తండ్రి వివాహేతర సంబంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కుమారులు తండ్రితో ఘర్షణపడి, తలపై ఇనుప పైపుతో బలంగా కొట్టి చంపిన ఘటనలో మృతుని భార్యతో పాటు ముగ్గురు కుమారుల మీద కేసు నమోదు చేసినట్లు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాటాల్డుతూ దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చింతల తిరుపతి (50) ఆగస్టు 29వ తేదీన కొడుకులతో జరిగిన ఘర్షణలతో నెట్టివేయబడడంతో తలకు సిమెంటు దిమ్మె తగిలి చనిపోయాడని ఫిర్యాదు ఆధారంగా తొలుత కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం శవపరీక్షలో తలపై బలమైన ఆయుధంతో కొట్టినట్లుగా గాయం ఉండడంతో పోలీసులు తమదైన శైలిలో మృతుని భార్యతోపాటు వారి ముగ్గురు కుమారులను విచారించగా తండ్రి వివాహేతర సంబంధం నేపథ్యంలో కుటుంబంలో కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయని, పరాయి మహిళతో సంబంధం వద్దని ఎంతగా వారించిన తండ్రి వినలేదని వారు తెలిపారన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 29న తండ్రి వివాహేతర సంబంధం పెట్టుకున్న దేవమ్మతో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సిద్దిపేట శివారు రామచంద్రనగర్ వద్ద చూసిన కుమారుడు అడ్డుకునే ప్రయత్నం చేయగా తండ్రి వినకుండా వెళ్లడంతో రాత్రి మద్యం ఇంటికి వచ్చిన తండ్రి తిరుపతితో కుమారులు తీవ్ర ఘర్షణకు దిగారు. దీంతో విసుగుచెందిన మూడవ కుమారుడు గణేష్ ఇంట్లోని ఇనుప పైపుతో తండ్రి తలపై బలంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే కుప్పలాడు. అనంతరం భార్య, ముగ్గురు కుమారులు తలకు తీవ్రగాయమైన తిరుపతిని ఆటోలో సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే తిరుపతి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై విచారణ అనంతరం మృతుని భార్య ఐలవ్వ, కుమారులు భాస్కర్, గణేష్, శివాజీ మీద హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.




## లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి

**కేజీబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

దౌల్తాబాద్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ః దేశ భవిష్యత్తు తరగతి గోడల మధ్య నిర్మించబడుతుందని, విద్యార్థి దశ నుండే ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కేజీబివి బాలికల వసతి గృహాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. వసతి గృహంలో ఉన్న సదుపాయాల గురించి ఆరా తీసి హాస్టల్ ప్రాంగణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను వెంటనే బాగు చేయాలని విద్యార్థుల రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల గురించి జిల్లా విద్యాధికారికి ఫోన్ చేస వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజులోలగా ఖాళీ పోస్టుల్లో ఉపాధ్యాయులను నియమించాలని, రెండు రోజుల్లో పాఠశాలను సందర్శించి నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. ఉపాధిహామీ నిధుల ద్వారా క్రీడాస్థలం మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఎంపిడిఓ రాజేష్‌కుమార్‌కు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎమ్మెల్యే పలు ప్రశ్నలు అడగగా వారు సమాధానం చెప్పకపోవడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుండే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని లక్ష్యాల సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. త్వరలోనే పాఠశాలకు మరోసారి వస్తానని, నాటికి విద్యార్థుల ప్రతిభ మెరుగుపడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ ముత్యంంగారి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు కషన్, కోనాయిపల్లి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, బీజేపిజిల్లా అధికార ప్రతినిధి కొకూరి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, భూపాల్‌రెడ్డి, తిప్పగొని సత్యనారాయణ గౌడ్, రమేష్‌గౌడ్‌తోపాటు

